తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం 29 మార్చి 2024 | పేజీలు : 08






## జైలు నాలుగు గోడల మధ్య

# నలుగుతున్న ఖైదీలు



## కిక్కిరిసిపోతున్న జైళ్లు..

### జైళ్ల కేపాసిటీ మించి పోతున్న ఖైదీలు

- పోక్సోకేసు లోనే వందలాది మంది మైనర్లు
- చట్టాలపై అవగాహన లేకపోవడం వల్లనే కేసులు
- జనంసాక్షి పరిశీలన పరిశోధన

*తెలంగాణ రాష్ట్రంలో జైళ్లు ఖైదీలతో కిక్కిరిసిపోతున్నాయి పరిమితి మించి మరి జైల్లలో ఖైదీలు నిండిపోతున్నారు ఇందులో పోక్సో కేసులు నమోదు అయ్యి జైలులో ఉండే వారిలో పోక్సో కేసుల వల్ల యువతనే ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు జైలు రికార్డులు చెబుతున్నాయి ఇందులో విచారణ ఖైదీలు శిక్ష ఖైదీలు ఉంటారు ఖైదీలకు విచారణ సక్రమంగా జరగాలంటే జైలు నుండి కోర్టుకు వారిని తీసుకెళ్లాలి కానీ కొంత కాలయాపన వల్ల ఖైదీలు ఇలా కొన్ని కేసుల్లో సంవత్సరాల కొద్ది జైల్లలోనే మగ్గుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి అయితే జైలు మ్యాన్యువల్ ప్రకారం ఖైదీకి సంకెళ్లు వేసి తీసుకురావద్దనే నిబంధన ఉందని దీనిపై ఇప్పటికే న్యాయ నిపుణుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి*

**రంగారెడ్డి/షాద్ నగర్ (జనంసాక్షి) :**
ఆ ఖైదీ నుండి ప్రమాదకరం ఉంది అతను పారిపోతాడేమో అనుకుంటే తీవ్రమైన నేరాలు చేస్తే తప్ప సంకెళ్లు వేయ్యకూడదని అలా సంకెళ్లు వెయ్యాలనుకుంటే ఆ పరిధిలో ఉన్న న్యాయస్థానం అనుమతి తీసుకొని సంకెళు వెయ్యాలని కొందరు సీనియర్ న్యాయవాదుల అభిప్రాయం ఇక ఖైదీ నేరాన్ని బట్టి బ్యారకు లో ఉంచాలని కానీ అలా కాకుండా ఒంటరి ఖైదీగా ఒంటరి సెల్ లో వెలుతురు లేకుండా పగలు రాత్రికి తేడా లేకుండా కనీసం ఆహారం పెట్టే వ్యక్తి ఎవరు అనేది కూడా కన్పించకుండా ఉంచడం ఆ ఖైదీకి అనుకోకుండ అనారోగ్య సమస్య ఫిట్స్ లాంటివి జ్వరం లాంటివి వస్తె పరిస్థితి ఎలా ఉంటుందో అనేది మరో విమర్శ జైలులో ఉండే ఖైదికి కూడా ప్రతి రోజు వైద్య పరీక్షలు నిర్వహించాలని జైలు మ్యానువల్ లో ఉందని సీనియర్ న్యాయ నిపుణులు చెబుతున్నారు జైలు అధికారులు తమ అధికారంతో ఖైదీల పట్ల ఇలా ప్రవర్తించడం రాజ్యంగనికి విరుమద్దని కొందరు సీనియర్ న్యాయవాధుల వాదన దీనిపై జనంసాక్షి పరిశీలన పరిశోధన జరిపింది ఖైదీల పట్ల జైలు అధికారులు సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరు చట్ట ప్రకారం ఖైదీలకు ఉన్న హక్కులు అమలవుతున్న తీరుపై జైలు అధికారులతో సిబ్బందితో వివరాలు రాబట్టే ప్రయత్నం చేసింది ఇందులో చంచల్ గూడా జైలు ఖైదీల సంఖ్య కెపాసిటి 1200 మాత్రమే కానీ ప్రస్తుతం 1700 మంది ఖైదీలు ఉన్నట్లు జైలు రికార్డులు చెబుతున్నాయి ఇందులో ఫోక్సో కేసుల్లో అరెస్టు అయ్యి జైలుకు వచ్చిన మైనర్ యువకుల సంఖ్యనే ఎక్కువగా ఉన్నట్లు జైలు అధికారులు చెబుతున్నారు చట్టాలపై అవగాహన లేకపోవడం కూడా ఒక కారణంగా గుర్తిస్తున్నారు అధికారులు ఇక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జైలులో ఖైదీల పరిధి 147 మంది కానీ ప్రస్తుతం 226 మంది ఖైదీలు మహబూబ్ నగర్ జిల్లా జైలులో ఉన్నారు ఇందులో కూడా ఫోక్సో కేసులో అరెస్టు అయ్యి జైళ్లులో ఉన్నవారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు జైలులో 226 మంది ఖైదీలు ఉంటే 100 మంది ఫోక్సో కేసులో అరెస్టు అయ్యినా వారే ఉన్నారు ఇక్కడ కూడా జైలు కేపాసిటీ మించి ఖైదీలు ఉన్నట్లు జైలు రికార్డులు చెబుతున్నాయి ఇక రాష్ట్ర వ్యాపితంగా సుమారుగా ఇదే పరిస్థితి ఉన్నట్లు కొందరి అభిప్రాయం ఇక జైళ్ల పరిపాలన ఖైదీల నిర్వహణకు సంబంధించిన నియమాలు నిబంధనలను తెలిపేందుకు జైలు మ్యాన్యువల్ ను దేశ వ్యాప్తంగా జైళ్ల పరిపాలనలో ఏకరూపతను సాధించడానికి అల్ ఇండియా మోడల్ జైలు మ్యాన్యువల్ తయారు చేశారు.

కానీ జైలు మ్యాన్యువల్ అమలు కావడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి ఖైదీలకు పౌష్టిక ఆహారం అందించే నిబంధన విషయంలో ఇంకా పూర్తి స్థాయిలో జైలు మ్యాన్యువల్ ప్రకారం ఆహారం అందడం లేదనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి జైళ్లలో 24గంటలు రెగ్యులర్ గా వైద్యులు అందుబాటులో ఉండాలనే జైలు నిబంధనల రికార్డులు చెబుతున్నాయి ప్రతి రోజు ఖైదీల ఆరోగ్య స్థితిగతులను పరీక్షించి వైద్య సదుపాయాలు అందించాలి కానీ ఇది పూర్తి స్థాయిలో అమలు కావడం లేదనేది కొందరి రాజకీయ ఖైదీల వాదన....




## రంజాన్ పండుగకు సకల సదుపాయాలను సమకూర్చండి

జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి




మియాపూర్ డివిజన్ పరిధి చెరువుల

## పరిరక్షణకు కట్టుబడి ఉన్నా

డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి




## పాన్ బ్రోకర్లు పరార్

నమ్మి తాకట్టు పెట్టి మోసపోతున్న అమాయక ప్రజలు, రైతులు

రోజురోజుకు మితిమీరుతున్న మర్వాడీల దందా

## ప్రణవ సామ లక్ష్మారెడ్డి 'గ్రీన్‌విచ్' విల్లాస్‌లో గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి హెూమం



**హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) :** అత్తాపూర్లోని ప్రణవ సామ లక్ష్మా రెడ్డి 'గ్రీన్‌విచ్' విల్లాస్ లో గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రణవ సామ లక్ష్మారెడ్డి గ్రీన్‌విచ్ విల్లాస్ భూమి పూజ కూడా జరిగింది. ఇక్కడ నిర్వహించిన యాగంతో ఈ ప్రదేశం ఆధ్యాత్మికను సంతరించుకుంది. వేద మంత్రోచ్చారణతో ఆ ప్రదేశం మార్మోగిపోయింది. ఇది అత్యంత పవిత్రమైన క్షేత్రంలా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ హెూమానికి హాజరైన భక్తులు, గృహ యజమానులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ మహా హెూమంలో సంపద, సుఖశాంతులు, విజయం ప్రసాదించమని లక్ష్మీ నరసింహా స్వామిని ప్రార్థించారు. ఈ హెూమం ప్రాజెక్ట్ అత్యుత్తమ నాణ్యతకు, నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రణవ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాంబాబు బూరుగు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన నివాస సముదాయాన్ని రూపొందించడం మా లక్ష్యమన్నారు. ఇది విలాసం, సౌకర్యం, స్థిరమైన జీవన విధానానికి నిదర్శనంగా నిలవనుందన్నారు. ఈ హెూమం మా నివాసులకు ప్రపంచ స్థాయి జీవన అనుభవాన్ని అందించే దిశగా మా ప్రయాణాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో, విస్తృత జీవన శైలి సౌకర్యాలతో ఆధునిక విల్లా జీవనాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేలా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ అందమైన, సౌలభ్యంతో కూడిన జీవనశైలిని కోరుకునే గృహ కొనుగోలుదారులలో ఆసక్తిని మరింత పెంచనుందని తెలిపారు. మాకు 'ప్రణవ వన్ హైదరాబాద్' దాని ఫేజ్-2 గొప్ప వారసత్వంగా ఉందన్నారు. ఇప్పుడు నగరంలో ఓ విల్లా ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో 9 ఎకరాల్లో 90 విల్లాలు నిర్మించనున్నామని చెప్పారు. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఐజీబీసీ గోల్డ్ సర్టిఫైడ్ ప్రాజెక్ట్ అన్నారు. ఇది రిసార్ట్ విల్లా ప్రాజెక్ట్‌లా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను 2026 మార్చి నాటికి పూర్తి చేయనున్నామన్నారు. ఇది సన్‌సిటీ, గచ్చిబౌలికి అనుసంధానంగా ఉంటుందన్నారు. అధునాతన వసతులతో విలువైన ప్రాజెక్ట్‌గా మారుతుందని తెలిపారు. మా ఇతర ప్రాజెక్టులు 'ప్రణవ వన్ హైదరాబాద్' ఫేజ్-2, హస్తినాపురం ఈస్ట్, వెస్ట్‌లో 9 అంతస్థుల భవన సముదాయం, రాయగిరిలో 'టెంపుల్ స్క్వేర్' ప్లాటింగ్ ప్రాజెక్ట్, నల్సార్ రోడ్‌లో 'రుద్రాంశ కౌంటీ' ప్లాటింగ్ ప్రాజెక్ట్ ఉన్నాయన్నారు.

# నీటి నిల్వలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలి

### సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అందరి నినాదం కావాలి




**ఉప్పల్ మార్చి 28 ( జనం సాక్షి):** కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లో ఘనంగా వరల్డ్ వాటర్ డే కార్యక్రమం నీటి నిలువలను కాపాడుతేనే భవిష్యత్ తరాలకు నీటిని అందించిన వారిగా మిగులుతామని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నీరు అనేది భవిష్యత్తులో అత్యంత విలువైనదిగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. నీటిని ఎంత పొదుపుగా మనం వాడుకుంటే.. భవిష్యత్ తరాలకు అంత నీటిని అందించిన వారిగా చరిత్రలో మిగిలిపోతామన్నారు.వరల్డ్ వాటర్ డే ను పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు ఉప్పల్ లోని కచ్చేరి ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అనేది అందరి నినాదం కావాలన్నారు. భూమి పైన గాలి ఎంత ముఖ్యమో.. నీరు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు కాపాడుకునే విషయంలో ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి డీజీఎం రజనీకాంత్ రెడ్డి, సత్యనారాయణ గారు, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ గారు ,సల్ల ప్రభాకర్ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, సోమ్ బాలమణి గారు , నాగారం వెంకటేష్,మాసెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు, మధు చారి, ముదిగొండ రవి, మంద సుమన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,హరి యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, గిరి ముదిరాజ్, బాబి,పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు, కార్యకర్తలు



**ఉప్పల్ మార్చి 28 ( జనం సాక్షి):** కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది.రామంతాపూర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారు అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు.కాంగ్రెస్ పార్టీ లో చేరినవారు కే. స్వామి, అంబటి కిట్టు, నరసింహులు, చల్లా రావు, నాగి రెడ్డి, షాగా అరవింద్ ,శంబులింగం ,కార్తీక్,నరేష్ ,నాగరాజు, వెంకటయ్య, నరసింహ, జనుముల్రి, శోభ, మహేశ్, సాయి యాదవ్, ఉదయ్ యాదవ్, చాంద్రీ, లక్ష్మణ్, బాగీషు,సరికొండ ,సంధ్య రాణి ,సుచిత్ర ,చిన్న కుమారి ,సింధు ,లస్సియా లక్ష్మి ,ఉష ,లత ,హైమావతి ,జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**నవాబుపేట మార్చి 28( జనం సాక్షి) :** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శు క్రవారం వికారాబాద్ జిల్లాలోని నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 11,64,000 (రూపాయలు పదకొండులక్షల అరవైనాలుగువేలు) విలువ గల 30 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పోలీస్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గీత సింగ్ రాథోడ్, డైరెక్టర్లు మహమ్మద్ ఖదీర్, నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, లింగయ్య, పార్వతమ్మ, తలారి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాడ నాగిరెడ్డి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్లు



**ఉప్పల్ మార్చి 28 ( జనం సాక్షి):** ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో ప్రతీనెలా ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం పలు అంశాల్లో రాయితీ అందిస్తుండడం సైతం ఇందుకు కారణంగా తెలుస్తోంది. మరోవైపు ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు.

## హంగామా ఓటీటీలో ఆకట్టుకునే థ్రిల్లర్ సినిమా విడుదల

**ఖైరతాబాద, మార్చి 28 (జనం సాక్షి) :** భారత దేశంలోని ప్రముఖ డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటైన హంగామా ఓటీటీ, దాని తాజా తెలుగు ఒరిజినల్ సిరీస్, ఎవరు ఎప్పుడూ ఎక్కడ(హిందీ: కబ్ క్యూం ఔర్ కహాన్)తో ప్రేక్షకుల ను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉందని హంగామా డిజిటల్ మీడియా సీఈఓ సిద్ధార్థ రాయ్ శుక్రవారం నగరంలో విడుదలన చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆయన మాట్లాడుతూ ఇది మోసం, రహ స్యాలు, కుట్రల ద్వారా ప్రేక్షకులను తీవ్రమైన ప్రయా ణంలో తీసుకెళ్లే ఒక ఉత్కంఠ భరితమైన క్రైమ్-థ్రిల్లర్ అన్నారు. పీఎస్ రావు దర్శకత్వం వహించి, కే 3 సినీ క్రియేషన్ బ్యానర్‌పై పి.శ్రీనివాసప్ప నిర్మిం చిన ఈ భారీ అంచనాలున్న సిరీస్ గురువారం నుంచి హంగామా ఓటీటీలో ప్రత్యేకంగా ప్రీమియర్ అవుతుందన్నారు.

## ప్లాటినం'తో ఉగాదిని ప్రత్యేకంగా జరుపుకోండి



**హైదరాబాద్, మార్చి 28 ( జనం సాక్షి):** 'ఉగాది'కి తెలుగు లోగిళ్లలో ఎంతో ప్రత్యేకత ఉంది. వసంత ఋతువును ఆహ్వానిస్తూ.. కొత్త ఆరంభాలకు సంకేతంగా ఈ పండగను జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు సంప్రదాయాన్ని పాటిస్తూ ఆనందాన్ని పంచుకుంటూ, కొత్త అధ్యాయాన్ని స్వాగతించేందుకు కలుసుకునే ఈ ప్రత్యేక సందర్భాన్ని, అరుదైన, విలువైన 'ప్లాటినం'తో మరింత విశిష్టంగా మార్చుకోవచ్చు. శాశ్వతమైన కాంతిని కలిగి ఉన్న ఈ ప్లాటినం ఉగాది నాడు కొత్త అవకాశాలు, ఆకాంక్షలకు వేదికగా నిలవనుంది. మీ కోసం ఏదైనా ప్రత్యేకమైన దానిని పొందాలనుకున్నా, మీ ప్రియమైన వారికి అర్థవంతమైన బహుమతిని అందించాలనుకున్నా, ప్లాటినం ఆభరణాలు వైపు చూడవచ్చు. మెన్ ఆఫ్ ప్లాటినం, ప్లాటినం ఎవారా, ప్లాటినం లవ్ బ్యాండ్స్ కలవు. ఇవి పురుషులు, స్త్రీలు, యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆభరణాలు. ఏది ఎంచుకున్నా ప్లాటినం మృదువైన మహత్యం ఉగాది వేడుకలకు మరింత అందాన్ని తెస్తుంది.

## ఉప్పల్ పీఎస్ ముందు మృతిని కుటుంబ సభ్యుల ధర్నా



**ఉప్పల్ మార్చి 28 ( జనం సాక్షి):** ఉప్పల్ లో గురువారం నవత ట్రాన్స్పోర్ట్ లారీ అదుపు తప్పి బీభత్సం సృష్టించింది.తెలిసిన విషయమే. ఈ ప్రమాదంలో మాచర్ల జోసెఫ్ కుమార్ అనే పాస్టర్ దుర్మరణం పాలయ్యాడు. గురువారం సికింద్రాబాద్ లో పగడాల ప్రవీణ్ కుమార్ అంత్యక్రియలకు జోసెఫ్ కుమార్ వెళ్తుండగా నవత ట్రాన్స్పోర్ట్ లారీ అత్యంత వేగంగా ఢీకొట్టింది. కాగా మృతుడి కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉప్పల్ పీఎస్ ముందు మృతుడి కుటుంబ సభ్యులు, నాయకులు ధర్నా చేశారు.

## నేడు శని అమావాస్య పురస్కరించుకొని ముస్తాబవుతున్న ఎన్కతల శనీశ్వర ఆలయం



మోమిన్ పేట మార్చి 28( జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన శంకర్ భారత్ మహరాజ్ ఆశ్రమంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి ఆలయం శని అమావాస్య సందర్భంగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామంలో గల శనీశ్వర ఆలయం ఉంది శంకర్ భారత్ మహారాజ్ తన స్వహస్తాలతో సప్త మందిరాలు సప్త వృక్షాలు నవగ్రహాలు శనీశ్వర ఆలయంతో పాటు ఇతర ఆలయాలు ఎన్నో శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో ఉన్నాయి శ్రీ శనీశ్వర స్వామికి శని అమావాస్య శని త్రయోదశి రోజున నల్లని నువ్వుల నూనె నల్లని గుడ్డ లతో తైలాభిషేకాలు చేస్తే మానవునికి పట్టిన శని తొలగిపోతుందని భక్తుల నమ్మకం శని అమావాస్య శని త్రయోదశి శనీశ్వరునికి అతి ప్రీతి అయిన రోజు కావున శని అమావాస్య సందర్భంగా మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణలోని వివిధ జిల్లాల ప్రజలు వేలాదిగా తరలి వస్తారు భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఈవో నరేందర్ అన్నదాన కార్యక్రమం త్రాగునీటి వసతి ఉచిత వైద్య శిబిరం రవాణా సౌకర్యం కొరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు వికారాబాద్ శంకరపల్లి సంగారెడ్డి మోమిన్ పేట నుండి స్పెషల్ బస్సుల సౌకర్యం ఉంటుందని దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారి నరేందర్ తెలిపారు ఉదయం తెల్లవారుజామునుండే భక్తులు పాల్గొని సామూహిక తైలాభిషేకంలో పాలు పంచుకోవాలని ఆయన సూచించారు.

## వ్యక్తి అదృశ్యం



జవహర్ నగర్ మర్చి 28: ( జనంసాక్షి ) పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదైంది. పల్లా లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త పల్లా శ్రీకాంత్ (38) గతంలో హత్యకేసులో శిక్ష అనుభవించి, డిసెంబర్ 2024లో జైలు నుండి విడుదలయ్యాడు. మానసిక స్థిరత్వం లేని కారణంగా, ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. మార్చి 27న ఉదయం 6:30 గంటలకు పాలప్యాకెట్ కొనడానికి వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. గతంలోనూ అతను రెండుసార్లు ఇలా అదృశ్యమైనట్లు ఆమె తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కీసర, మార్చి 28(జనం సాక్షి): నాగారం మున్సిపాలిటీలోని 33/11 కెవి చక్రిపురం సబ్-స్టేషన్ 11 కెవి శిల్పా నగర్ ఫీడర్ పరిధిలోని ఫీడర్ లైన్ల మరమ్మత్తుల కారణంగా శనివారం సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణ కాలనీ రోడ్ నంబర్ 1 నుండి 12 వరకు, శివ సాయి ఎన్‌క్లేవ్, లోటస్ కాలనీ, అన్నమయ్య కాలనీ, జే డి ఎన్‌క్లేవ్, ఓం సాయి నగర్, కేబుల్ కాలనీ, శిల్పా నగర్, ఓల్డ్ మోడీ, మల్లికార్జున్ నగర్, వెంకట్ రెడ్డి కాలనీ, సాయి దుర్గా నగర్, భాగ్య నగర్, శ్రీనివాస నగర్ అలాగే 11 కెవి గాంధీ నగర్ ఫీడర్ పరిధిలోని సాయంత్రం 4 నుండి సాయంత్రం 4:30 వరకు గాంధీ నగర్, మాదిరెడ్డి మల్లా రెడ్డి కాలనీ, బీఎంఆర్ ఎన్‌క్లేవ్, వెస్ట్ గాంధీ నగర్, భవానీ నగర్, శివాలయం, 11 కెవి సాయిబాబా టెంపుల్ ఫీడర్ పరిధిలోని మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3 గంటల వరకు సాయిబాబా కాలనీ, ఈస్ట్ గాంధీ నగర్, ప్రశాంత్ నగర్, సాయి ధరణి కాలనీ, రాజ్ సుఖ్ నగర్, సాయి మహిమ కాలనీ, నేతాజీ నగర్, హనుమకొండ కాలనీ, తూర్పు హనుమాన్ నగర్, అన్నపూర్ణ కాలనీ, గౌరీ ఎన్‌క్లేవ్, 33/11 కెవి నాగారం సబ్ స్టేషన్ 11 కెవి బండ్లగూడ ఫీడర్ పరిధిలోని మధ్యాహ్నం 3 నుంచి 3.30 వరకు బండ్లగూడ, విరాట్ కాలనీ, ఠాకూర్ కాలనీ, శ్రీ రామ్ నగర్ కాలనీ, మోడీ అపార్ట్‌మెంట్లు, కెఎస్ఆర్ టౌన్‌షిప్, అరుంధతి కాలనీ, ప్రజా సాయి గార్డెన్ రోడ్, రామ కృష్ణ నగర్, సంతోష్ నగర్, ఐకామ్ కంపెనీ, లక్ష్మీ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, ఈడెన్ గార్డెన్, ఆర్టీకే వై -జంక్షన్, నగర్ ఎన్ జీ ఆర్ కాలనీ, విఆర్ ఆర్ ఫేజ్ 1, 2, ఇందిరమ్మ కాలనీ, కెవిఆర్ వాటర్ ప్లాంట్ వెనుక వైపు, వరర్ విఆర్ ఆర్ హోమ్స్,ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

### ఏప్రిల్ 30 వరకు దరఖాస్తు గడువు పొడిగించాలి : కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



యాలాల మార్చి 28 ( జనంసాక్షి ) : రాజీవ్ యువ వికాస్ పథకంలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించి ఏప్రిల్ 30 వరకు గడువు పొడగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండల తహసీల్దార్ కు కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కొద్ది రోజులు మాత్రమే ఉంది. అదేవిధంగా ఉగాది మరియు రంజాన్ సెలవులు రావడం ద్వారా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్స్ ఆలస్యం అవుతున్నాయి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ నెల చివరినాటికి దరఖాస్తు గడువు పొడిగించాలని కోరారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో పన్నెండు సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రుల రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనల ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది. ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసే క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకులు చాలా మంది నిరాశ తో వెనుతిరుగుతున్నారు. కావున వెంటనే ప్రభుత్వం రేషన్ కార్డు లేకపోయినా అప్లికేషన్ పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ,మైనార్టీ,ఓబీసీ యువతి యువకులకు మేలు జరుగే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కొప్పుల నర్సిములు,బిఆర్ ఎస్ ఎస్సీ సెల్ మండల నాయకులు మెట్టి కృష్ణ, బిఎస్ పి తాండూర్ ఉపాధ్యక్షులు క్రిష్ణయ్య గౌడ్, రామచందర్ లబ్ధిదారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను అవమానిస్తున్న ప్రభుత్వ పెద్దలు

### తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ



ఇబ్రహీంపట్నం, మార్చ్ 28( జనం సాక్షి) : భావి భారత పౌరులను తయారు చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోని ఎమ్మెల్యేలు మరియు మంత్రులు అనేక రకాలుగా అవమానపరుస్తూ విమర్శిస్తున్నారు అని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ మంచాల మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఒకరేమో ప్రభుత్వ ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ పెట్టాలి అంటారు, మరొకరేమో రిజల్ట్ సరిగా రావడం లేదు అంటారు, ఒకరేమో 100% రిజల్ట్ రావాలంటారు, ఒకరేమో ఉపాధ్యాయ ఉద్యోగులకు ఒకటో తారీకు ఆ జీతం ఇస్తున్నాం అని అంటారు, అవి తప్ప ఇంకా ఏమి ఇవ్వలేము రిటైర్మెంట్ అయితే బెనిఫిట్స్ ఇవ్వలేము అని, జీతాలు లక్షల్లో బెనిఫిట్స్ కోట్లల్లో అని బదులాం చేస్తున్నారు, స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉపాధ్యాయులకు 50 శాతం సెలవులు ఉంటాయి అంటారు కానీ అవి విద్యార్థుల మానసిక స్థితి ఆధారంగా ఎప్పుడూ నిర్ణయించబడిన అను దినాలనీ, అవి ఇప్పుడు కొత్తగా వచ్చినవి కాదు అని, ఉపాధ్యాయులు ఉదయం ఏ సమయానికి వెళ్లి సాయంత్రం ఏ సమయం వరకు పాఠశాలల్లో పని చేస్తున్నారో వారికి తెలియని విషయం కాదు, ఉపాధ్యాయులు సెలవులలో స్పాట్ కేంద్రాలలో మండే ఎండలో పరీక్ష పేపర్లు కరెక్షన్ చేస్తారు, ఎండ కాలంలో సప్లమెంటరీ పరీక్షల విధులకు హాజరవుతారు, జూన్ మొదటి వారం నుంచే బడిబాటను నిర్వహిస్తారు, బడిలో ఉండే అనేక సమస్యలతో పోటీపడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, పేద విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తాడు ఇవన్నీ తెలిసి కూడా ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ ఉపాధ్యాయులను ఈ విధంగా అవమానించడం వారి మనసును బాధ కలిగించే విషయం అని, ఇతర ఉద్యోగులకు ఇచ్చినట్లు ఉపాధ్యాయులకు 30 రోజులు ఈ ఎల్ ఇవ్వడం లేదని ప్రభుత్వ పెద్దలకు తెలియని విషయం కాదు, ఉపాధ్యాయులు తమ జీవితాంతం పనిచేసిన ఒక కారు కొనుక్కోవడం, ఒక ఇల్లు కట్టుకోవడం తప్ప ఇంకా ఏమి కూడబెట్టిన సందర్భాలు లేవని తెలిసి కూడా ఈ విధంగా ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయులని విమర్శిస్తూ మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు చేసిన సేవ చిరస్థాయిగా నిలుస్తుంది



మోమిన్ పేట మార్చి 28 (జనం సాక్షి) : ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు చేసిన సేవ చిరస్థాయిగా నిలిచిపోతుందని డిసిసిబి డైరెక్టర్, మేక వనం పల్లి పిఏసిఎస్ చైర్మన్ పి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మేక వనం పల్లి సహకార సంఘంలో సీఈవోగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణయ్య పదవి విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి అంజిరెడ్డి మాట్లాడుతూ, మేక వనం పల్లి సహకార సంఘం మొదటి స్థానానికి తీసుకు రావడానికి బాలకృష్ణయ్య ఆహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. బాలకృష్ణయ్య రైతులకు చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. పదవి విరమణ పొందిన బాలకృష్ణయ్య ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. పదవి విరమణ పొందిన బాలకృష్ణయను పిఏసిఎస్ సంఘ సభ్యులు పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వినయ్ కుమార్, సిబ్బంది జహంగీర్, యాదయ్య, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది అందేకార్ యాదిలాల్



తలకొండపల్లి మార్చి 28(జనంసాక్షి) : ఆమనగల్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది అందేకార్ యాదిలాల్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సీనియర్ న్యాయవాది,మాజీ అధ్యక్షుడు లక్ష్మణ శర్మ పర్యవేక్షణలో ఆమనగల్ కోర్టు ఆవరణలో న్యాయ వాదులు సమావేశమై,బార్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆవ నగల్ మండలం కోనాపూర్ గ్రామానికిచెందిన అందేకార్ యాదిలాల్,ఉపాధ్యక్షులుగా ఏ.రామకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా దుద్దు అంజనేయులు యాదవ్,సంయుక్త కార్యదర్శి ఎం.విజయ్‌కుమార్,కోశాధికారిగా కొప్పు కృష్ణ,లైబ్రేరియన్ గా వస్పుల మల్లేష్,లు ఎన్నికయ్యారు. నూతన బార్ అసోసియేషన్ కమిటీకి ఎన్నిక పత్రాన్ని అందజేసి బార్ అసోసియేషన్ సభ్యులు సత్కరించి అభినందించారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని యాదిలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బార్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణశర్మ,జగన్,మల్లే గౌడ్,సుధాకర్ రెడ్డి,కృష్ణయ్య, వెంకట్ గౌడ్,మల్లేష్,శ్రీను,మురళీ,తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వాడకంపై తల్లి మందలింపు

### 16 ఏళ్ల బాలిక అదృశ్యం



**జవహర్‌నగర్, మార్చి 28: (జనంసాక్షి ):** పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియా వాడకంపై తల్లి మందలించిందనే కారణంగా 16 ఏళ్ల బాలిక ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం బోయిని అనుష్క మార్చి 27న ఉదయం 10 గంటల సమయంలో ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల అధిక వినియోగంపై తల్లిదండ్రులతో గొడవ పెట్టుకోవడంతో . దీంతో ఆమె తల్లి బోయిని రాణి మందలించగా, అనుష్క ఇంటి నుండి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనుష్క తరచూ శ్రవణ్ అనే యువకుడితో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంభాషించేదని, అతడిపై అనుమానం ఉన్నట్లు తల్లి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.బాలిక ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## సామాజిక సేవకుడు నర్ల సురేష్‌కు ఉగాది పురస్కారం




**అల్వాల్, మార్చి 28 (జనంసాక్షి):** భారత్ టుడే న్యూస్ ఇతర సంస్థల ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు – 2025 కార్యక్రమం క్లాసిక్ గార్డెన్స్, బలం రాయిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో పత్రికా విలేకరులు, వ్యాపారవేత్తలు, సామాజిక సేవకులు, వివిధ రంగాల ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందజేశారు. సామాజిక సేవలో విశేషంగా నిలిచిన మచ్చ బొల్లారం కు చెందిన సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు నర్ల సురేష్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన సేవా కార్యక్రమాలు పలువురి అభినందనలు పొందాయి.

## మచ్చ బొల్లారంలో జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మైనంపల్లి



**అల్వాల్, మార్చి 28 (జనంసాక్షి):** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫ హీమ్, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ సమక్షంలో "జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం డివిజన్ ఇంచార్జ్ బొబ్బిలి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం కౌకూర్ బస్ స్టాప్ వద్ద నిర్వహించబడింది. ఈ సందర్భంగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాపు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమాన పరుస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా



కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేగాక, భరత్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన మైనంపల్లి, అక్కడ సరైన వసతులేమీ లేకపోవడంతో పిల్లలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో చిన్నారులు కష్టాలుపడుతున్నారని గుర్తించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు చర్యలు కోరారు. అంగన్వాడీ కేంద్ర అభివృద్ధికి అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు దాతలను సంప్రదించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, సీఎల్ యాదగిరి, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ గౌడ్, భాస్కర్, మల్లెల శివ, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం యాదవ్, మల్లికార్జున్, వెంకటేష్ గౌడ్, కేబుల్ శేఖర్, శకుంతల నాయుడు, కవిత, లక్ష్మి తదితరులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ అక్రమరవాణాని అరికట్టాలి : ఏపీఎం నర్సింలు



**జిల్లేడు చౌదరిగూడ/జనంసాక్షి :** శుక్రవారం నాడు జిల్లేడు చౌదరిగుడా మండల మహిళా సమాఖ్య భవనంలో మానవ అక్రమ రవాణాపై ఏపిఎం అవగాహన కల్పించారు మానవ అక్రమణ ఏ విధంగా జరుగుతుంది అరికట్టేందుకు మహిళా సంఘం లీడర్లకు ఒకరోజు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. మానవ ఆక్రమ రవాణాకు గురి అవుతే 19301001041098181కి కాల్ చేసి తెలుపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రమేష్ దేవయ్య స్వర్ణలత స్వరూప సమ్మక్క ఈసీ సభ్యులు వివోఏలు పాల్గొన్నారు.

## ఓటీఎస్ ద్వార్ ముక్తదార్ ఆస్తిపన్నులు చెల్లించడం అభినందనీయం

### మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి



**తాండూరు మార్చి 28(జనంసాక్షి)** ఓటీఎస్ ద్వార్ ముక్తదార్ ఆస్తిపన్నులు చెల్లించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం తాండూరు పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడు ముక్తదార్ పాష ఆయన ఇంటికి చెందిన ఇంటిపై పాత బకాయిలతో కలిపి సుమారు 40వేలు ఉండడంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఓటీఎస్ కింద రూ. 25వేలకు చేరింది.దీంతో శుక్రవారం ఆయన తాండూరు మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహా రెడ్డికి మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల సమక్షంలో చెల్లించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆస్తిపన్నుల బకాయిలపై ఓటీఎస్ ద్వారా 90శాతం వడ్డీ రాయతీ కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటీఎస్ ద్వార్ ముక్తదార్ ఆస్తిపన్నులు చెల్లించడం అభినందనీయ మన్నారు. అదేవిధంగా మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల మాట్లాడుతూ మున్సిపల్లో ఓటీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని, ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**మొయినాబాద్,మార్చి 28 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో 64 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 31 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల తహసీల్దార్ గౌతమ్కుమార్ ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే పాల్గొని చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలో 64 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరైన వాటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా 31 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గౌతమ్కుమార్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మందార చంద్రారెడ్డి రాంరెడ్డి రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్రెడ్డి, సర్ధార్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, ఎంపీడీవో సంధ్య, నాయకులు శ్రీనివాస్యాదవ్, రాజుగౌడ్, హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన పుండ్లగుర్ల అశోక్ యాదవ్ పంచలింగాల శ్రీనివాస్ల రెడ్డి మాడి దయాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, బాబు, వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు వరం

### మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, మార్చి 28 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశం అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు, కిరాణా షాపులు, బ్యాంగిల్ స్టోర్లు, బ్యూటీ పార్లర్లు వంటి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పురుషులకు ఫోటో స్టూడియో, డీజిల్ ఆటో, ఎలక్ట్రానిక్ ఆటో, లైట్ సెట్టింగ్, సౌండ్ ఆపరేటింగ్ తదితర వ్యాపారాల్లో అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి యువకుడు తన అభిరుచికి అనుగుణంగా వ్యాపారాన్ని ఎంచుకుని, సద్వినియోగం చేసుకుని, తన కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి. ఈ పథకాన్ని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలి అని ఆయన సూచించారు.

## వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడండి

### ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



**యాచారం,మార్చి 28( జనం సాక్షి) :** యాచారం మండలంలో ఉన్న 24 గ్రామ పంచాయతిలలో వేసవి కాలాన్ని దుష్టిలో పెట్టుకొని బోరు మోటార్లు బోరు బావులు బాగుచేయించి గ్రామాలలో సరఫరా అవుతున్న మిషన్ భగీరథ మంచి నీటిని అంతరాయం లేకుండా సరఫరా చేసే విదంగా పంచాయతీ కార్యదర్శులను, మిషన్ భగీరథ సిబ్బంది ని ఆదేశించాలని కోరుతూ యాచారం యాచారం మండలం బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ నరేందర్ రెడ్డీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోగికర్ రమేష్, గోరిగె బీరప్ప, నడుకుడి కృష్ణ, పల్లపు నరేష్, నారిమల్ల రమేష్, సాటు మల్లేష్, పత్తి రాజు, పెద్దులు, కొండాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు భారత రాజ్యాంగమే రక్ష

### జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అవగాహన సదస్సులో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్



**కీసర, మార్చి 28(జనం సాక్షి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గం,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, జై జగత్ అవగాహన సదస్సు సమావేశం మున్సిపల్ పరిధిలోని తిరుమల గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చి, నవ భారతాన్ని నిర్మించి, దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశాభివృద్ధి కీలక పాత్ర పోశించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, ఈ రోజు కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపీ కాంగ్రెస్ పార్టీ ఐడియాలనిజీని, చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని అన్నాడు. భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రిగా ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలోని అణగారిన వర్గాల సంక్షేమం కొరకు, బడుగు బలహీన వర్గాల ఔన్నతి కొరకు దేశ ప్రజలంత సమానమేనని భావించి, భారత రాజ్యాంగాన్ని రచించారని, కానీ నేడు బీజేపీ, అర్ ఎస్ ఎస్ పవిత్ర మైన భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తూ అవహేళన చేస్తున్నదని, మనుధర్మ శాస్త్రం, సనాతన ధర్మం పేరుతొ బీజేపీ కులమతాల మధ్య, ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి దేశంలో కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తూన్నదని, అలాంటి వాటి నుండి దేశ ప్రజలను రక్షించాలని కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్నదని తెలిపారు. బీజేపీ, అర్ ఎస్ ఎస్ వాటి భావజాలం నుండి ఈ దేశాన్ని రక్షిస్తూ, ప్రజల అభివృద్ధి కోరకు భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని తెలిపారు. దానికి దేశంలో ఉన్న ప్రజలను సంఘటిత పరిచి, చైతన్య పరచడానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అంతిమంగా ఈ దేశ ప్రజలకు భారత రాజ్యాంగమే రక్షణ అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ అధ్యక్షులు సురకంటి శ్రీకాంత్ రెడ్డి, కీసర మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటి డైరెక్టర్ లు బత్తుల వేణు గోపాల్, ఈగ శ్వేత, దమ్మాయి గూడ మున్సిపల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు జూపల్లి శోభా రాణి, కీసర మండల మహిళ అధ్యక్షురాలు బాలమణి, మాజీ కౌన్సిలర్లు శ్రీలత రామారావు, వెంకటేష్ గౌడ్, యాదగిరి గౌడ్, ఎన్ ఎస్ యుఐ నాయకులు అభిలాష్, అరవింద్, కీసర గ్రామ కమిటి అధ్యక్షులు జూపల్లి రవి, నాయకులు దిలీప్, గోవింద్ సింగ్, సంతోష్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రజలు ఉపయోగించు కోవాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, మార్చి 28 (జనంసాక్షి)** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలానికి చెందిన షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను 81 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.81 లక్షల 9 వెల విలువ గల 396 చెక్కుల రూపేణా లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయ నిధికి చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.29 లక్షల 79 వెల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డిసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గం సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, సున్నపు వసంతం, మార్పల్లి కృష్ణా రెడ్డి, టీపీసీసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎర్ర మల్లేష్, మండల పార్టీ ఆధ్యక్షులు వీరేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, కేసారం శ్రీనివాస్, జనార్ధన్, నాయకులు, కార్యకర్తలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్



**మర్పల్లి మార్చి 28 (జనంసాక్షి)** శుక్రవారం రాష్ట్ర పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కు ప్రజా భవన్ లో కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శుల సర్వీసు, ఎఫెక్టివ్ డేట్ కి సంబంధించిన ప్రాసెస్ మొదలు పెడుతూ గురు వారం సర్క్యులర్ విడుదల చేసినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నాగరాజు, ట్రెజరర్ శశిధర్ గౌడ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ శెట్టి, నరేందర్ రెడ్డి, సంజీవ్ కుమార్, ఆనందం తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

### మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్



**మొయినాబాద్,మార్చి 28 (జనంసాక్షి):** నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన నిరుద్యోగ యువత ధరఖాస్తు చేసుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నిరంజన్గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగు యువత దృష్ట్యా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన నిరుద్యోగ యువత నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సూచించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత వారి కుటుంబ సభ్యులపై భారం పడకుండా ప్రభుత్వం ఆలోచించి ఈ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. యువత చదువుకున్నప్పటికి ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా ఉండకూడదని వారి కోసమే రాజీవ్ యువ వికాస్ పేరుతో 6 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దేవేందర్‌నగర్ మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు



**జవహర్‌నగర్, మార్చి 28 (జనంసాక్షి):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ మసీదులో మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మైనార్టీ అధ్యక్షుడు ఎండి పాషా మియా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య పాల్గొని ముస్లిం సోదరులకు రమజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఇద్రిస్ అలీ, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే. రాజు యాదవ్, హైమద్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రమజాన్ మహత్యం, మత సామరస్యాన్ని పదిలపరిచే ఇలాంటి వేడుకలు సమాజంలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగగా, ముస్లిం సోదరులు పండుగ ఆనందాన్ని కుటుంబసభ్యులతో పంచుకున్నారు.

## రాజేంద్రనగర్ కోర్ట్స్ న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షునిగా మామిడి మధుసూదన్ రెడ్డి



**మొయినాబాద్, మార్చి 28(జనం సాక్షి) :** గురువారం నాడు జరిగిన ఎన్నికలలో మధుసూదన్ రెడ్డిని న్యాయ వాదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మిగతా పోస్టులకు అన్నిటికీ పోటీ జరగగా వాటిలో అధ్యక్షునిగా కాసోజు యాదగిరి ప్రధానకార్యదర్శిగా బంధయ్య సంయుఖకార్యదర్శిగా జ్ఞానేశ్వర్ చారి మహిళా కార్యదర్శిగా అనిత కోశాధికారిగా లక్ష్మయ్య లైబ్రేరియన్ గా అమృత్ రెడ్డి స్పోర్ట్స్ కార్యదర్శిగా కిరణ్ అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా భగీందర్ సింగ్, యశ్వంత్ ,మహేందర్ రెడ్డి, రాజు ,రమేష్ గెలుపొందారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ కక్షిదారులకు న్యాయం జరిగేలా అదేవిధంగా బార్, బెంచ్ సంబంధాలు అన్నివిధాలుగా సహకరించేవిధంగా ఉంటానని తెలియ చేస్తున్నాను.

## మొకిలా పోలీస్ స్టేషన్‌కు విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**శంకర్ పల్లి మార్చి 28(జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, భూ వివాదాలకు సంబంధించిన కేసుల్లో మోకిలా పోలీసుల ముందు విచారణను హాజరయ్యారు. శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలోని భూముల విషయంలో సామ దామోదర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు జీవన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు తమ భూమిని ఆక్రమించారని ప్లాట్లు నిర్మించి విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఫిర్యాదు ఆధారంగా మోకిలా పోలీస్ స్టేషన్‌లో చీటింగ్, దోపిడీ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. దింతో ఆయన సుప్రీం కోర్ట్ ను ఆశ్రయించగా అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో ఆ ఆర్డర్ కాపీ ని మొకిలా పోలీస్ స్టేషన్ లో సమర్పించి విచారణ కు హాజరు అయ్యారు.

# మియాపూర్ డివిజన్ పరిధి చెరువుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నా

## డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి



**శేరిలింగంపల్లి, మార్చి 28(జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని చెరువుల పరిరక్షణకు, వాటి పునరుజ్జీవన అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని... ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వెనకడుగు వేయబోనని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి తోకలిసి మియాపూర్ డివిజన్ పరిధి గురునాథం చెరువు, పటేల్ చెరువు, పెద్ద కుడి చెరువు పునరుజ్జీవన, సుందరీకరణ పనులను శు క్రవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి మాట్లాడుతూ గురునాథం చెరువు, పటేల్ చెరువు, పెద్ద కుడి చెరువుల సుందరీ కరణ, పునరుద్ధరణ పనులు పూర్తయితే ఆయా చెరువుల దశ, దిశ మారనుందని, చెరువుల భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించడంతోపాటు సుందర శోభితంగా తీర్చిదిద్దే బాధ్యతనుకూడా తాను స్వయంగా తీసుకోవడం జరిగిందన్నారు. గురునాథం చెరువు పటేల్ చెరువు పెద్ద కుడి చెరువుల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శేర్లింగంపల్లి జెడ్సి ఉపేందర్రెడ్డి, శేరిలింగంపల్లి డిసి మోహన్ రెడ్డి, మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులు, ఆయా శాఖల జిహెచ్ఎంసి అధికారులు తదితరులతో కలిసి తాను చెరువులలో కొనసాగుతున్న పునరుద్యోగ పనులను పరిశీలించడం జరిగిందని కార్పొరేటర్ వివరించారు. డివిజన్ పరిధి చెరువులలోకి పరిసర ప్రాంతాల నుండి మురుగునీరు వచ్చి చేరుతున్నందున నిరంతా కలుషితమైందని, చెరువుల సుందరీకరణ పనులద్వారా తిరిగి పూర్వవైభవాన్ని సంతరింపజేసుకునేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. మల్లిగవాడ్ పరిశ్రమ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సామాజిక బాధ్యతలో భాగంగా గురునాథం తదితర చెరువుల సుందరీకరణ పనులను నిర్వహించడానికి లక్షల రూపాయలను విరాళంగా అందించడం ఆహ్వానించప్పదగ్గ పరిణామం అని... ఇలాంటి సామాజిక సేవలో మరిన్ని కంపెనీలు ముందుకు వస్తే శేరిలింగంపల్లిని అద్భుత ప్రగతి పథంవైపు మళ్ళిస్తానని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు శ్రీకాంత్ ధీమాను వ్యక్తం చేశారు. చెరువుల సుందరీ కరణ క్రమంలో చెరువు కట్టలు మరింత దృఢంగా నిర్మించడానికి నీటిపారుదల శాఖ అధికారులు పకడ్బందీ వ్యూహంతో వ్యవహరించాలని, గురునాథం, పటేల్ చెరువు, పెద్ద కుడి చెరువులోకి మురుగునీటిని రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువు చుట్టూ భూగర్భ డ్రైనేజీ మురుగునీటి కాలువను నిర్మించాల్సిన అవసరం ఉందని, చెరువుల అలుగు మరమ్మత్తులు, ఇతర పునరుద్ధరణ పనులు, ఉదయం సాయంత్రం పాదాచారులకు వెసులుబాటుగా ఉండేలా మార్నింగ్ వాక్ ట్రాక్ ను సుందరీకరణ పనులలో భాగంగా నిర్మించనున్నామని అరికెపూడి ఉప్పలపాటి తెలియజేశారు. వీలైనంత త్వరలో నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను అభివృద్ధిపరిస్తే ఓవైపు మురుగునీరు, అనారోగ్య సమస్య సమసిపోయి ఆహ్లాదకరమైన చెరువుతోపాటు మార్నింగ్ వాక్ ట్రాక్ ఎమ్మెల్యే భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లిగ వాడ్ ఫౌండేషన్ సభ్యులు రామ్, చైతన్య, జిహెచ్ఎంసి ఆయా శాఖల అధికారులు ఎస్.సి శంకర్, ఈఈ ఇంద్ర భాయ్, ఏసిపి నాగిరెడ్డి, చందానగర్ సర్కిల్ వైద్యాధికారి రవి, డిఈ దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ పండుగకు సకల సదుపాయాలను సమకూర్చండి

## జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

శేరిలింగంపల్లి, మార్చి 28 (జనంసాక్షి) : ముస్లింలు ఘనంగా నిర్వహించుకునే రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రతి మసీదు వద్ద సకల సౌకర్యాలను సమకూర్చాలని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహాయ సహకారాలు అందిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్ పరిధి కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును శుక్రవారం మసీదు ట్రస్టు ప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మహా పర్వదినం ముస్లింలకు ఎంతో పవిత్రమైందని... ఈ పండుగను పురస్కరించుకొని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు, వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ నేపథ్యంలో మసీదుల వద్ద మౌలిక వసతుల కల్పన, ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు. ఇంట్లో భాగంగానే శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి తాను సందర్శించినట్టు తెలిపారు. మసీదువద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మసీదుల వద్ద వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జెడ్సి ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని, నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి, ఏసిపి నాగిరెడ్డి, డిఈ శ్రీదేవి, వైద్యాధికారి డాక్టర్ రవి, ఏఈ ప్రశాంత్, ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పాన్ బ్రోకర్లు పరార్

## నమ్మి తాకట్టు పెట్టి మోస మోసపోతున్న అమాయక ప్రజలు, రైతులు

### రోజురోజుకు మితిమీరుతున్న మర్వాడీల దందా

*పంటల పెట్టుబడులు, పిల్లల స్కూల్స్, తదితర అవసరాల కోసం బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకుంటున్న జనం చివరకు మోసపోతున్నారు. మండల కేంద్రంలో కొందరు మర్వాడీలు పాన్ బ్రోకర్ల దందా కొనసాగిస్తున్నారు. ఇలా కొనసాగిస్తూ బోడు తిప్పేసిన సంఘటన లు చోటు చేసుకుంటుండటంతో ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మొద్దు జనానికి అంతు చిక్కడంలేదు.*




**మర్పల్లి మార్చి 28 (జనంసాక్షి) :** మధ్యతరగతి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు రాజస్థాన్ మార్వాడీలు సామాన్య ప్రజల సొమ్ముతో ఆడుకుంటున్నారు. అత్యవసర సమయంలో డబ్బులు అవసరం కొద్దీ ఉన్న కొద్ది బంగారం తాకట్టు పెట్టి మార్వాడీల నుండి డబ్బులు తెచ్చుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకుంటున్నారు. మరికొందరు కొత్త నగలు చేసుకోవడానికి మరువాడీలను ఆశ్రయిస్తూ వారికి నగదును ఇచ్చి బంగారం తయారు చేసుకుంటున్నారు. ఇదంతా బాగానే ఉన్నా మార్వాడీలు రెండు మూడు సంవత్సరాల నుండి గ్రామాల్లో దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని లావాదేవీలు జరుపుతూ వస్తున్నారు. డబ్బులు బంగారు జమకాగానే బోడు తిప్పేస్తూ సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల కాలంలో వికారాబాద్, యాదగిరిగుట్ట, ధరూర్ లో రాజస్థాన్ వ్యాపారులు ప్రజల నుంచి బంగారం డబ్బులు సేకరించి వారి సొంత రాష్ట్రాలకు బంగారం నగదుతో పరారయ్యారు.. అంతేకాకుండా కొందరు రాజస్థాన్ మార్వాడీలు ప్రభుత్వానికి రావలసిన పన్నులు రాకుండా డూప్లికేట్ బిల్లులను ప్రజలకు ఇస్తూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కొడుతున్నారు. నగలు కొనుగోలు చేసిన వారికి జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వానికి జీఎస్టీ ఎగ్గొడుతున్నారు. ఇదే అదునుగా చూసి రాజస్థాన్ బంగారం కుదువ పెట్టుకుని అధిక వడ్డీలు వసూలు చేసి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. చేసిన అప్పులకు అధిక వడ్డీతో ఎక్కువ అవడంతో కుదరపెట్టిన బంగారం వారే లాక్కోవడంతో ప్రజలు ఏమి తోచని స్థితిలో ఉండిపోతున్నారు. మర్పల్లి మండల కేంద్రంలో సుమారు నాలుగు రాజస్థాన్ మార్వాడీల నగలు దుకాణాలను గత నాలుగు ఐదు సంవత్సరాల కింద ఏర్పాటు చేసి ప్రజలతో లావాదేవీలు జరుపుతున్నారు. ప్రజలు బంగారం తాకట్టు పెట్టి కొత్త నగలు చేసుకుంటూ వారిని నమ్ముతూ వస్తున్నారు. వారి బంగారం భద్రమే అని ఇటీవల జరుగుతున్న సంఘటన చూసి ప్రతి ఒక్కరు వారిని బంగారాన్ని విడిపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బంగారంపై రుణాలు తీసుకోవడానికి సమయం పట్టడంతో రాజస్థాన్ మార్వాడీలను అమాయక ప్రజలు ఆశ్రయించి మోసపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి రాజస్థాన్ మార్వాడి నగల వ్యాపారస్తులపై నిగా పెట్టి వారి బిల్లులను రిజిస్టర్లు పరిశీలించవలసిందిగా పలువురు ప్రజలు కోరుతున్నారు.